క్లుప్తంగా

అర్హులకు ప్రభుత్వ పథకాలు అందిస్తాం



మాట్లాడుతున్న చైర్‌పర్సన్ కళ

సిరిసిల్లటౌన్: అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందేలా చూస్తామని సిరిసిల్ల మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ అన్నారు. గురువారం పట్టణంలోని 39వ వార్డులో నిర్వహించిన ప్రజాపాలన వార్డుసభలో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం పురపాలక సంఘం ఆధ్వర్యంలో ప్రభుత్వ పథకాల అమలుకు అన్ని వార్డుల్లో దశలవారీగా సభలు నిర్వహిస్తున్నామని వివరించారు. ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, రైతు భరోసా తదితర పథకాల కోసం దరఖాస్తు చేసుకున్నవారి వివరాలు వార్డు సభల ద్వారా ప్రకటించి అర్హులకు అందేలా కృషి చేస్తామన్నారు. జాబితాలో పేర్లు లేనివారు ఆందోళన చెందవద్దని, పథకాలను ప్రజలకు అందించడం నిరంతర ప్రక్రియగా పేర్కొన్నారు. అధికారులు ప్రజల యొక్క సందేహాలను తీరుస్తూ దరఖాస్తు చేసుకోవడంలో ప్రజలకు సహకరించాలని సూచించారు. వైస్ చైర్మన్ మంచె శ్రీనివాస్, కౌన్సిలర్ ఆకుల కృష్ణ, మున్సిపల్ ఆర్వో రామ్మోహన్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. అలాగే పట్టణంలోని 11,30,37వ వార్డుల్లో అధికారులు సభలు నిర్వహించి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు.

పరిచారక పోస్టులను భర్తీ చేయండి



ఈవో వినోద్‌రెడ్డికి వినతిపత్రం అందిస్తున్న ప్రతాప రామకృష్ణ, బ్రాహ్మణులు

వేములవాడ: రాజన్న ఆలయంలో 11 పరిచారక పోస్టులు, 2 వైష్ణవ అర్చక పోస్టులను ఘరిపట్టి కలిగిన హక్కుదారుల కుటుంబాల నుంచి నియామకాలు చేపట్టాలని పేర్కొంటూ బీజేపీ జిల్లా అధ్యక్షుడు బ్రాహ్మణులు ఈవో కొప్పుల వినోద్‌రెడ్డికి గురువారం వినతిపత్రం అందించారు. రాజన్న ఆలయంలో పూజలు కొనసాగించేందుకు అర్చకుల కొరత ఉందని, వెంటనే నియామకాలు చేపట్టాలని కోరారు.

కాటమయ్య రక్షణ కవచాలు అందజేత



వేములవాడరూరల్ : మండలంలోని మర్రిపల్లి గౌడ కులస్తులకు గురువారం కాటమయ్య సేఫ్టీ మోకులను అందజేశారు. జిల్లా బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ రాజమనోహర్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. కార్యక్రమంలో ట్రైనర్స్ గుర్రం శ్రీనివాస్ గౌడ్, ఇల్లందుల అంజిగౌడ్, వెంగల తిరుపతి గౌడ్, గౌడ సంఘం అధ్యక్షుడు తీగల రాములు గౌడ్, చింతలకోటి రవీందర్ గౌడ్, జాగిరి రాజు, రాజమల్లు గౌడ్, ఎల్లయ్య గౌడ్, మర్రిపల్లి గౌడ కులస్తులు పాల్గొన్నారు.

విజయవంతం చేయాలి

తంగళ్లపల్లి: ఎస్సీ ఏబీసీడీ వర్గీకరణను అమలు చేయాలని డిమాండ్‌తో ఫిబ్రవరి 7న జరిగే వెయ్యి గొంతులు లక్ష డప్పులు మహాసభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు సావనపల్లి బాలయ్య పిలుపునిచ్చారు. మండలంలోని బద్దెనపల్లి ఎస్ఎస్ ఫంక్షన్‌హాల్‌లో బుధవారం మండలస్థాయి సమావేశం నిర్వహించారు. బాలయ్య మాట్లాడుతూ మందకృష్ణ మాదిగకు మద్దతుగా శుక్రవారం జిల్లాకేంద్రంలో సన్నాహక సభను నిర్వహిస్తున్నామని, నాయకులు డప్పులతో తరలిరావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా డప్పు కళాకారుల ఉపాధ్యక్షుడు పసుల దుర్గయ్య, ప్రధాన కార్యదర్శి ఆవునూరి రమేశ్, ఉపాధ్యక్షుడు కుర్మ రాజు, చెదల రాకేశ్, గడ్డం లక్ష్మీనారాయణ, కార్యవర్గ సభ్యులు సిరిసిల్ల మహేశ్, కొల్లాపురం నరేశ్, గౌరవ అధ్యక్షుడు మల్యాల లచ్చన్న, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు శంకర్, తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

కోనరావుపేట: మరిమడ్ల ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలో ఆరో తరగతిలో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ రాజ్‌సూరత్ యాదవ్ తెలిపారు. ప్రవేశాలకు బాలబాలికలు వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. బాలికలకు 30 సీట్లు, బాలురకు 30 సీట్లు ఉన్నాయని, ఫిబ్రవరి 16లోపు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ

రుద్రంగి: మండలంలోని మానాల గ్రామంలో గురువారం రాష్ట్ర సహకార యూనియన్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి కాంగ్రెస్ నాయకులతో కలిసి లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు తూం జలపతి, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

నిరసనలు.. నిలదీతలు

ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు, ఆత్మీయ భరోసా, రైతుభరోసా, రేషన్‌కార్డుల అర్హులకు సంక్షేమ పథకాలను అమలుచేసేందుకు గ్రామసభల ద్వారా జాబితా విడుదల చేసేందుకు నిర్వహించిన గ్రామసభల్లో మూడోరోజు గురువారం నిరసనల పర్వం కొనసాగింది. జాబితాలో తమ పేర్లు లేవని అధికారులను నిలదీశారు. అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవచ్చని అధికారులు తెలపడంతో మళ్లీ దరఖాస్తులు అందజేశారు.



ఎల్లారెడ్డిపేటలో గ్రామసభకు హాజరైన ప్రజలు



ఇల్లంతకుంట : వల్లంపట్ల గ్రామసభలో పాల్గొన్న అధికారులు



ముస్తాబాద్ : పోతుగల్‌లో అధికారులను నిలదీస్తున్న ప్రజలు

చందుర్తి: మండలంలోని మల్యాల, జోగాపూర్, తిమ్మాపూర్, రామరావుపల్లెలో గ్రామసభలు జరిగాయి. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తులు చేసినా తమ పేర్లు ఎందుకు రాలేదంటూ అధికారులను నిలదీశారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాలు అందుతాయని, మళ్లీ దరఖాస్తు చేసుకోవచ్చని అధికారుల తెలిపారు.

ముస్తాబాద్: ముస్తాబాద్, పోతుగల్ గ్రామాల్లో ప్రజాపాలన గ్రామసభలు జరిగాయి. పోతుగల్ సభలో పలువురు ఆత్మీయ భరోసా పేర్లు రాలేదని, రేషన్‌కార్డులు మంజూరుకాలేదని అధికారులను నిలదీశారు.

వేములవాడఅర్బన్: అర్హులైన వారందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తామని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. వేములవాడ మండలం రుద్రవరంలో ప్రజాపాలన గ్రామసభకు ఆయన హాజరై మాట్లాడారు. జాబితాల్లో పేర్లురాని వారు మళ్లీ దరఖాస్తులు చేసుకోవాలన్నారు. తహసీల్దార్ మహేశ్ కుమార్, పార్టీ అధ్యక్షుడు కనుకయ్య, తదితరులు ఉన్నారు. వేములవాడ మున్సిపల్ పరిధి నాంపల్లి, వేములవాడ మండలం చీర్లవంచ, గుర్రవానిపల్లి, రుద్రవరంలో గ్రామసభలు నిర్వహించారు.

ఎల్లారెడ్డిపేట: మండలకేంద్రంలోని గ్రామ పంచాయతీ ఆవరణలో గ్రామసభలో పెండింగ్ బిల్లులపై గత లబ్ధిదారులు ఆందోళన చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఏ ఒక్క పథకం తమకు అందడం లేదని గ్రామస్తులు అధికారులను నిలదీశారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకుల మధ్య వాగ్వాదం జరిగింది. పోలీసులు జోక్యం చేసుకోని ఇరువర్గాలవారిని శాంతింపజేశారు. అక్కపల్లి, దుమాల, రాగట్లపల్లి, గుండారం, ఎల్లారెడ్డిపేట, రాచర్లతిమ్మాపూర్ గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించారు. జిల్లా వ్యవసాయాధికారి అఫ్జల్‌బేగం, ఏఎంసీ చైర్మన్ సాబేరా బేగం, సింగిల్‌విండో చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి హాజరై మాట్లాడారు.

కోనరావుపేట: మండలంలోని గ్రామాల్లో గ్రామసభలు రసాభాసగా జరిగాయి. కొండాపూర్, కొలనూర్, వెంకట్రావుపేట, నాగారం, నిజామాబాద్, మరిమడ్ల, గోవిందరావుపేట, బావుసాయిపేటలో ప్రజాపాలన గ్రామసభలు నిర్వహించారు. మళ్లీ దరఖాస్తులు ఎందుకని అధికారులను ప్రశ్నించారు.

ఇల్లంతకుంట: వంతడుపుల, వల్లంపట్ల గ్రామసభల్లో అధికారులను నిలదీశారు. ప్రభుత్వ ఉద్యోగులు, భూములున్నవారికే జాబితాల్లో పేర్లు ఉండటంపై అధికారులను నిలదీశారు. సిరికొండ, సోమారంపేట, నర్సక్కపేట, తిప్పాపూర్, పొత్తూరులో గ్రామసభలు నిర్వహించారు.

తంగళ్లపల్లి: ఇందిరమ్మకాలనీ, ఓబులాపూర్, బాలమల్లుపల్లె, దేశాయిపల్లె, సారంపల్లి, గోపాలరావుపల్లె, చిన్నలింగాపూర్ గ్రామసభలు నిర్వహించారు.

వీర్నపల్లి: రంగంపేట, శాంతినగర్ గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించారు. మండల మార్కెట్ కమిటీ చైర్మన్ లకావత్ రాములు మాట్లాడుతూ.. గ్రామంలో భూ సమస్యలు ఉన్నాయని త్వరగా పరిష్కారం చేయాలన్నారు. రైతు భరోసా, ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డుల లబ్ధిదారుల వివరాలను చదివారు. శాంతినగర్ గ్రామపంచాయతీ విరాళంగా ఇచ్చిన భూమిని స్వాధీనం చేసుకుని హద్దులు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

రుద్రంగి: మండలంలోని సర్పంచ్, రూప్లానాయక్ తండా గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించారు. ఏమైనా అభ్యంతరాలు ఉంటే గ్రామసభలో అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. రేషన్ కార్డు, సంక్షేమ పథకాల మంజూరికి దరఖాస్తులు స్వీకరించారు.



చందుర్తి మండలంలోని మల్యాల పంపు హౌజ్‌నుంచి బండపల్లి రిజర్వాయర్‌లోకి నీటి సరఫరా అయ్యే ప్రధాన కాలువకు గండిపడి కూలిపోయింది. రెండేళ్ల క్రితం కురిసిన భారీ వర్షాలతో ఈ ప్రధాన కాలువ సిమెంట్ లైనింగ్ ఎక్కడికక్కడే కూలింది. వ్యవసాయ పొలాల నుంచి వచ్చే వరదనీటితో ప్రధాన కాలువ మట్టితో నిండిపోయింది. దీంతో నీటి సరఫరాకు తీవ్ర అంతరాయం కలుగుతోంది. అధికారులు కూలిన కాలువ లైనింగ్ పనులు తిరిగి నిర్మాణం చేపట్టాలి. కాలువ పనులు చేపట్టకపోతే రబీలో నీటి సరఫరా కష్టమవుతోంది.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి : సంతు ప్రకాశ్, ఎల్లపంల్లి ప్రాజెక్టు ఈఈ,సెల్ నెంబర్ : 9618811282

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9440243048, 9705346626

బాల్కొండ ఎమ్మెల్యేపై ఆరోపణలు సరికాదు



మాట్లాడుతున్న దెగావత్ తిరుపతి

రుద్రంగి: గ్రామసభల్లో బీఆర్ఎస్ నాయకులను ఉసిగొల్పి గొడవలు సృష్టిస్తున్నారని బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డిపై రాష్ట్ర సహకార యూనియన్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి అసత్య ఆరోపణలు చేయడం సరికాదని, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దెగావత్ తిరుపతి డిమాండ్ చేశారు. గురువారం ఆయన పార్టీ నాయకులు, గిరిజన తండా గ్రామాల మాజీ సర్పంచులతో కలిసి సమావేశం య నిర్వహించారు. ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి మానాల, గిరిజన తండా గ్రామాలపై ప్రత్యేక శ్రద్ధతో పార్టీలకతీతంగా సీఎంఆర్ఎఫ్, కల్యాణలక్ష్మి చెక్కులు అందించినట్లు తెలిపారు. అధిక నిధులు తీసుకువచ్చి మానాల, గిరిజన తండా గ్రామాలను అభివృద్ధి చేశారన్నారు. ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని గద్దెనెక్కి అమలు చేయకుండా మళ్లీ స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓట్లు దండుకునేందుకే గ్రామ సర్పంచులు, ఇన్‌చార్జులు, తీర్మానాలు లేకుండా కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామసభలు నిర్వహిస్తుంది ఆరోపించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, గిరిజన తండా గ్రామాల మాజీ సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.

టీయూడబ్ల్యూజే డైరీ ఆవిష్కరణ



డైరీ ఆవిష్కరిస్తున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ , తదితరులు

వేములవాడఅర్బన్: టీయూడబ్ల్యూజే (ఐజేయూ) యూనియన్ 2025 నూతన డైరీని వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గురువారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు దండి సంతోష్‌కుమార్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దాసరి దేవేందర్, రేగుల దేవేందర్, వేములవాడ అధ్యక్షుడు పుట్టపాక లక్ష్మణ్, మహేశ్, శ్రీనివాస్, శ్రీధర్, కలీంపాషా, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేశ్ తదితరులు ఉన్నారు.

రైతులకు అందుబాటులో మార్కెట్ సేవలు



బోయినపల్లి: వ్యవసాయ మార్కెట్ సేవలు రైతులకు అందుబాటులోకి తెచ్చేందుకు ప్రణాళికలు తయారు చేస్తున్నట్లు బోయినపల్లి ఏఎంసీ చైర్మన్ బోయిని ఎల్లేశ్‌యాదవ్ పేర్కొన్నారు. మార్కెట్ కమిటీ కార్యాలయంలో గురువారం పాలకవర్గం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గత వానాకాలం సీజన్‌లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా పెద్దఎత్తున ధాన్యం కొనుగోళ్లు చేపట్టినట్లు తెలిపారు. ఎమ్మెల్యే మేడిపెల్లి సత్యం సహకారంతో త్వరలో మార్కెట్‌యార్డులో అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. సమావేశంలో వైస్‌చైర్మన్ నిమ్మ వినోద్‌రెడ్డి, కార్యదర్శి పి. రమణ, డైరెక్టర్లు గుడి రాజశేఖర్‌రెడ్డి, అనుముల హరికృష్ణ, ఎండీ. బాబు, మెరుపుల మహేశ్, నీరటి ప్రదీప్, కల్లెపెల్లి సతీశ్, అద్దంకి రమేశ్, రోమాల అజయ్, ట్రేడర్ జక్కని సందీప్ మార్కెట్ సిబ్బంది పాల్గొన్నారు.

సీఎం, మంత్రుల చిత్రపటానికి క్షీరాభిషేకం



హన్మాజిపేటలో క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు

వేములవాడరూరల్: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు నిరుపేదలకు ఎంతో ఉపయోగపడుతాయని రూరల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. మండలంలోని హన్మాజిపేటలో సీఎం, మంత్రుల చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిర ఆత్మీయ భరోసా లాంటి పథకాలు నిరుపేదలకు ఎంతో అనుకూలంగా ఉన్నాయన్నారు. గత పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్కరేషన్ కార్డు, ఇందిరమ్మ ఇల్లు ఇవ్వలేదన్నారు. అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, సీతక్క, తుమ్మల నాగేశ్వర్‌రావు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు సంగస్వామి, బండ శ్రీనివాస్, ఆదిల్, గోవర్దన్ రెడ్డి, తీగల ఎల్లయ్య, కరుణాకర్, చిలక ప్రభాకర్, ఏఎంసీ డైరెక్టర్ మ్యాక స్రవంతి, హరినందన్ రెడ్డి, ఎడవెల్లి అనిల్, పొత్తూరి నరేశ్, శారద, పసుల లక్ష్మీరాజం , అవునూరి కిరణ్, మూర్గం అనిల్, కార్తీక్, కొమ్ము వేణు, శేరి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల ర్యాలీ



వేములవాడలో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

వేములవాడ: రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని కోరుతూ వేములవాడ పట్టణంలో ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థలకు చెందిన విద్యార్థులు గురువారం ర్యాలీ నిర్వహించారు. హెల్మెట్ ధరించాలని, మద్యంతాగి వాహనాల నడపవద్దని పేర్కొంటూ నినాదాలు చేశారు.

డీఎల్‌పీవో విచారణ



విచారణ చేస్తున్న డీఎల్‌పీవో నరేశ్

ముస్తాబాద్: మండలంలోని మొర్రాయిపల్లె పంచాయతీ కార్యదర్శిపై వచ్చిన ఫిర్యాదు మేరకు గురువారం విచారణ జరిపినట్లు డీఎల్‌పీవో నరేశ్ తెలిపారు. పంచాయతీ కార్యాలయంలో రికార్డులను పరిశీలించామన్నారు. ఇంటిపన్నుల వసూళ్లలో రశీదులు తారుమారు చేశారన్న అభియోగాల మేరకు రశీదుల పుస్తకాలు పరిశీలించినట్లు తెలిపారు. పంచాయతీ నిధులు, పన్నుల వసూళ్లపై విచారణ నివేదికను కలెక్టర్‌కు అందజేస్తామన్నారు.

'పది' విద్యార్థులకు గోరుముద్ద



గోరుముద్ద ప్రారంభిస్తున్న ఉపాధ్యాయులు

గంభీరావుపేట: మండలంలోని నాగంపేట జెడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థుల కోసం దాతల సహకారంతో గోరుముద్ద కార్యక్రమాన్ని గురువారం ప్రారంభించారు. కార్యక్రమంలో దాత ఆంజనేయులుగౌడ్, మాజీ ఎంపీటీసీ నాగభూషణం, మాజీ ఎస్ఎంసీ చైర్మన్ రాజు, ప్రధానోపాధ్యాయుడు బాల ఎల్లయ్య, గంధ్యాడపు శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు రూ. 3వేలు దాతలు అందించారు.

వర్గీకరణ అమలు చేయాలి



మాట్లాడుతున్న భరత్

సిరిసిల్లటౌన్: రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని వెయ్యిగొంతులు- లక్ష డప్పుల మహా కళాప్రదర్శన రాష్ట్ర కోఆర్డినేటర్ రామంచ భరత్ డిమాండ్ చేశారు. గురువారం ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడారు. ఫిబ్రవరి 7న హైదరాబాద్‌లో జరిగే లక్ష డప్పుల మహాసభ విజయవంతం చేయడానికి శుక్రవారం జిల్లా కేంద్రంలో నిర్వహించే అవగాహన సదస్సుకు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ హాజరవుతారని పేర్కొన్నారు. జిల్లాలోని మండలాలు, గ్రామాల నుంచి ప్రతీ మాదిగ బిడ్డ డప్పు సంకన వేసుకొని ఉదయం 10.30 గంటలకు జిల్లా కేంద్రంలోని అంబేడ్కర్ విగ్రహం వద్దకు చేరుకుని మందకృష్ణకు స్వాగతం పలకాలని కోరారు. కరీంనగర్ ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి రుద్రారపు రామచంద్రం, కళామండలి జిల్లా అధ్యక్షుడు గజ్జల అశోక్, రాష్ట్ర నాయకులు ఆవునూరి ప్రభాకర్, గుండా థామస్, ఎంఎస్పీ జిల్లా అధ్యక్షుడు కానాపురం లక్ష్మణ్, జిల్లా కన్వీనర్ ఎలగందుల భిక్షపతి, జిల్లా కో కన్వీనర్‌లు రాకేశ్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

పీహెచ్‌సీ సందర్శన

తంగళ్లపల్లి(సిరిసిల్ల): తంగళ్లపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం నేషనల్ హెల్త్ మిషన్ పాపులేషన్ రీసెర్చ్ సెంటర్ (జనాభా పరిశోధన కేంద్రం బృందం) సభ్యులు సందర్శించారు. ఆసుపత్రిలోని రికార్డులు పరిశీలించి పలు వివరాలు తెలుసుకున్నారు. బృందం సభ్యులు డాక్టర్ ఫ్రాన్సిస్ జేవియర్, డాక్టర్ థాంగ్, మెడికల్ ఆఫీసర్ స్నేహ, సిబ్బంది పాల్గొన్నారు.

ఇంటి వివాదంలో ఇద్దరిపై దాడి

ఎల్లారెడ్డిపేట: మండలంలోని రాచర్లబొప్పాపూర్‌లో ఇంటి రిజిస్ట్రేషన్ విషయంలో ఘర్షణ పడి ఇద్దరిపై కర్రలతో దాడి చేశారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు దాడిచేసిన ఇద్దరిపై గురువారం రాత్రి పోలీసులు కేసు నమోదు చేశారు. ఎస్సై రమాకాంత్ తెలిపిన వివరాల ప్రకారం... రాచర్లబొప్పాపూర్‌కు చెందిన జాగిరి రాజవ్వ నివాసముంటున్న ఇంటిని కోడలు జాగిరి దేవేంద్ర తన కూతురు పేరుపై ఇంటిని రిజిస్ట్రేషన్ చేయాలని కోరింది. అందుకు రాజవ్వ నిరాకరించింది. దీంతో దేవేంద్రతో పాటు మండలంలోని రాచర్లగుండారంకు చెందిన తన అల్లుడు తిరుమల్‌తో కలిసి అత్త రాజవ్వ, ఆడబిడ్డ పద్మపై కర్రలతో దాడిచేశారు. రాజవ్వ ఫిర్యాదు మేరకు దేవేంద్ర, తిరుమల్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రమాకాంత్ పేర్కొన్నారు.

రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలకు ఎంపిక



వంశిక

ముస్తాబాద్: మండలంలోని నామాపూర్ జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థి గూడెపు వంశిక రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలకు ఎంపికయ్యారు. కరీంనగర్ జిల్లాస్థాయి అండర్-17 క్రికెట్ ఎంపికపోటీల్లో వంశిక ప్రతిభ కనబర్చిందని ప్రధానోపాధ్యాయుడు సుధాకర్ తెలిపారు. భద్రాచలంలో జరిగే రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీల్లో వంశిక జిల్లా జట్టు తరఫున ఆడుతుందని పీడీ కుంట శ్రీనివాస్ తెలిపారు. వంశికను ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు.

ప్రమాదాల నియంత్రణకే రహదారిపై గుర్తులు



చందుర్తి: రోడ్డుపై ప్రమాదాలను అరికట్టేందుకు రహదారిపై ప్రమాద సూచిక గుర్తులు వేయించినట్లు ఎస్సై అంజయ్య తెలిపారు. వాహనదారులు ప్రమాదాల బారినపడకుండా ఉండేందుకు ప్రధాన రహదారిపై సూచిక గుర్తులతో పాటు తరచూ ప్రమాదాలు జరిగే రోడ్లపై బారికేడ్లను ఏర్పాటు చేశారు. మూడపల్లిలోని రహదారిపై సూచిక గుర్తులను వేయిస్తున్నట్లు తెలిపారు. ఎస్సైతోపాటు సిబ్బంది తదితరులు ఉన్నారు.

తహసీల్దార్‌కు వినతి



వినతిపత్రం ఇస్తున్న శాంతినగర్ గ్రామస్తులు

వీర్నపల్లి: మండలంలోని శాంతినగర్ గ్రామంలో ఇళ్లకు హక్కుల కల్పించాలని కోరుతూ గురువారం గ్రామస్తులు తహసీల్దార్ మారుతిరెడ్డికి వినతిపత్రం ఇచ్చారు. లావణి పట్టా భూముల్లో 130 ఇళ్లను నిర్మించుకున్నామని, రైతు భరోసా పథకం నుంచి సదరు ఇళ్ల స్థలాలను తొలగించారని తెలిపారు. ఆ భూములకు ఎలాంటి హక్కులు లేకపోవడంతో భవిష్యత్తులో ఇబ్బందులు పడే అవకాశం ఉందన్నారు. ఆ భూములకు హక్కులు కల్పిస్తూ పత్రాలను పంపిణీ చేయాలని కోరారు. గ్రామస్తులు లక్పతి, భూక్య రాజునాయక్, మల్లేశం, సంతోష్, ప్రకాష్, రవి, మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

ప్రధాని చిత్రపటానికి క్షీరాభిషేకం

ఇల్లంతకుంట: మండలకేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో ప్రధాని మోదీ, కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్‌కుమార్ చిత్రపటాలకు బీజేపీ మండలనాయకులు క్షీరాభిషేకం చేశారు. కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ సహకారంతో రూ.కోటి 30లక్షల ఈజీఎస్ నిధులతో సీసీరోడ్డు, డ్రైనేజీ పనుల కోసం నిధులు విడుదలైనట్లు వారు తెలిపారు. బీజేపీ మండల అధ్యక్షుడు బూమల్ల అనిల్‌కుమార్, జిల్లా కౌన్సిల్ మెంబర్ సాయిగౌడ్, నాయకులు పాల్గొన్నారు.

నేతాజీకి ఘన నివాళి

నేతాజీ సుభాష్ చంద్రబోస్‌ను ప్రతిఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని పలువురు పేర్కొన్నారు. గురువారం సిరిసిల్ల, వేములవాడ పట్టణం, అన్ని మండలాల్లో సుభాష్ చంద్రబోస్ జయంతిని నిర్వహించారు. ఆయన చిత్రపటాలు, విగ్రహాలకు పూలమాల వేసి ఘననివాళి అర్పించారు. వేములవాడ పట్టణంలో ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, సిరిసిల్ల పట్టణంలోని సుభాష్‌నగర్‌లో మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ నేతాజీ విగ్రహాలకు నివాళి అర్పించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల ఆధ్వర్యంలో నాయకులు ఆయన జయంతిని నిర్వహించారు. అనంతరం ఆయన సేవలను కొనియాడారు. ప్రజాప్రతినిధులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు. – సాక్షి నెట్‌వర్క్



సిరిసిల్లటౌన్: సుభాష్‌నగర్‌లో నివాళి అర్పిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ కళ, నాయకులు



వేములవాడ: సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి నివాళి అర్పిస్తున్న విప్ ఆది శ్రీనివాస్



బోయినపల్లి : అంబేడ్కర్ చౌరస్తాలో..



చందుర్తి : మర్రిగడ్డలో ..



కోనరావుపేట: సుద్దాలలో ..

సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

ఎల్లారెడ్డిపేట: దుమాలలో ఐదుగురికి మంజూరైన రూ.1.75లక్షల విలువైన సీఎం సహాయనిధి చెక్కులను కాంగ్రెస్ నాయకులు గురువారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు అందె సతీశ్, నాయకులు కదిరే శ్రీనివాస్, రవి, మధు, తదితరులున్నారు.